నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
బుధవారం
2 ఏప్రిల్
2025
పేజీలు 8
గుంటూరు పల్నాడు






# అత్యున్నతమైన డిజైన్లతో శంకర్‌విలాస్ ఫ్లై ఓవర్ నిర్మాణం

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడి
- నాలుగు వరసల ఆర్ఓబి ఏర్పాటు
- మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు హైవే రూ.98కోట్ల కేటాయింపు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని , భవన యజమానులకు, వ్యాపారులకు వీలైనంతగా ఇబ్బందులు తగ్గించేలా శంకర్ విలాస్ వద్ద నూతన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అత్యున్నతమైన డిజైన్లు రూపొందించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనవాస మూర్తి తో కలసి శంకర్ విలాస్ వద్ద నూతన రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మాణంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ శంకర్ విలాస్ వద్ద ప్రస్తుతం ఉన్న రెండు వరుసల ఆర్వోబీ స్థానంలో నూతనంగా నాలుగు లైన్లతో ఆర్వోబీ నిర్మించటానికి కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ హైవే శాఖ రూ.98 కోట్లు కేటాయించిందన్నారు. నూతన ఆర్వోబీ హిందూ కళాశాల వైపు మహిళ కళాశాల జంక్షన్ నుంచి లాడ్జి సెంటరు వైపు అరండపేట 9వ లైను వరకు 930 మీటర్లు పొడవు ఉంటుందని, బ్రిడ్జి క్రింద అరండల్ పేట 4వ లైను వద్ద 18 మీటర్లు వెడల్పుతోను, అరండల్ పేట 5వ లైను వద్ద, గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుప్రతి వద్ద 14 మీటర్లు వెడల్పుతో అండర్ పాస్ లను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. బ్రిడ్జ్ విస్తరణకు సమీపంలోని 134 భవనాలలో కొంత స్థలం సేకరించటం జరుగుతుందన్నారు. బిడ్జి నిర్మాణానికి అవసరమైన మిగతా 3వ పేజీలో



ఉపాధి హామీ నిధులతో పశువుల కోసం
# నీటి తొట్టెల నిర్మాణం

- తొట్టెకు రూ.45 వేలు కేటాయింపు
- 12,500 నీటి తొట్టెల నిర్మాణం
- రూ.56.25 కోట్లు నిధులు మంజూరు
- ఈ నెల 15నాటికి నిర్మాణం పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

**గుంటూరు జిల్లా మేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పల్లెల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలతోపాటు రైతులకు భరోసా ఇచ్చే విధంగా ఉపాధి హామీ నిధులను వినియోగిస్తున్నారు. గోకులాల నిర్మాణం, పంట నీటి కుంటల తవ్వకాన్ని ఉపాధి హామీ పథకంలో భాగం చేసిన విధంగానే ఇప్పుడు పాడి రైతుల కోసం మరో కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ చేపట్టింది. వేసవిలో పశువులు నీటి కోసం ఇబ్బందిపడకుండా ఉండేందుకు గ్రామాల్లో నీటి తొట్టెలు నిర్మిస్తున్నారు. గ్రామాల్లో పశు సంపదకి తాగు నీటి సమస్య ఎదురు కారాదని, అందుకోసం నీటి తొట్టెలు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ – సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. 12,500 నీటి తొట్టెలు నిర్మిస్తున్నారు. ఇందుకోసం ఉపాధి హామీ నుంచి రూ.56.25 కోట్లు నిధులు వెచ్చిస్తున్నారు. ఈ నీటి తొట్టెల నిర్మాణం ఈ నెల 15వ తేదీనాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేసవిలోనే ఈ తొట్టెలు సంపూర్ణంగా వినియోగంలోకి రావాలని స్పష్టం చేశారు.

**25 లక్షల పశువులు, మూగ జీవాలకు నీరు**

పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం. పశువులకు ఉద్దేశించిన నీటి తొట్టెల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. ఒక్కో నీటి తొట్టెకు రూ.45 వేలు వెచ్చిస్తారు. ఈ నీటి తొట్టెలు ద్వారా రోజుకి 25 లక్షల పశువులు, మూగ జీవాలు నీరు తాగే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి మిగతా 3వ పేజీలో




మే నుండి ఏటీఎం సైజులో..
# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి
- ఏప్రిల్ 30 తో కేవైసీ పూర్తి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. ఇవాళ(మంగళవారం) మంత్రి నాదెండ్ల మనోహర్ ఏపీ సచివాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.

## విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ప్రోగ్రామ్



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నారాకోడూరులోని సీఎంఎస్ చిల్డ్రన్ హెూమ్‌లో ప్లాంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎంఎస్ చిల్డ్రన్ హెూమ్‌లో మొక్కలు నాటడంతో పాటు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, బుక్స్, టవాళ్లు, ఇతర విద్యాసామాగ్రిని అందజేసామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కల ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఎన్ఎస్ఎస్ అనేది యువతలో సామాజిక బాధ్యతలు పెంచే ముఖ్యమైన పాత్రను పోషిస్తుందన్నారు. అంతేకాకుండా దేశంలో యువతకు సేవా కార్యాలయాలపై అవగాహన కలిగేలా, సామాజిక చైతన్యం పెంచే మార్గంగా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీలో పాల్గొన్న దాసరి కోటేశ్వరావు, కిరణ్ కుమార్



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా పంపిణీ జరిగింది . బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో ఎస్సీ కాలనీ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో రాష్ట్ర ఎస్సీ సి సెల్ ఉప అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలెక్షన్ ముందు మాట ప్రకారం వికలాంగులకు 6,000/-, వితంతువులకు 4,000/- వినుకొండ శాసన సభ్యులు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట చొప్పున ప్రతి నెల 1%ర% తరికే పంపిణీ చేసినందుకు ఆయనకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు వెల్లటూరు సిబ్బంది కిరణ్ కుమార్ గారు, మెదేపల్లి పెద్ద దావీదు,పత్రా పెద్ద గాలియ , పెద్దీటి ఇస్సాకు, పల్లామేశాల రామయ్య, మేడిపల్లి ససయ, మేడిపల్లి నాగయ్య, ప్రభుదాసు, చెన్నూరి గురవయ్య, మేడిపల్లి సింహాద్రి. తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లోగా పైలట్ గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ సూరజ్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావు పేట:జిల్లాలో 25 పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో నిర్వహిస్తున్న భూముల రీసర్వే వారం రోజుల్లోగా అధికారులు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆదేశించారు. వాస్తవ భూ హక్కుదారుల సమాచారాన్ని సర్వేలో నమోదైన వివరాలను సరి చేసి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలన్నారు.స్థానిక కలెక్టరేట్ లో రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రెండవ దశ గ్రామాల ఎంపిక పూర్తి చేసి గ్రామ సరిహద్దులు నిర్ణయించే కార్యక్రమం ప్రారంభించాలన్నారు. రేషన్ కార్డు దారుల ఈ కేవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నారదముని, ఆర్డీవో మధులత, సర్వే ఏడీ భానుకీర్తి, తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్న నాగేశ్వరరావు



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం వడ్డెంగుంట గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి పెమ్మసాని నాగేశ్వరావు, పెన్షన్ పంపిణీ అనంతపురం ఎన్.ఆర్.జి.ఎస్. నిధులు కింద మూగ జీవలు త్రాగుటకు నీటి తోట్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పెమ్మసాని నాగేశ్వరావుమరియు బొల్లాపల్లి మండల తహసీల్దార్ సుధాకర్ ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు,వికలాంగులు మరియు ఇతర నిరుపేద వర్గాల వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఆసరాగా నిలుస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని క్రమం తప్పకుండా లబ్ధిదారులకు అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బొల్లాపల్లి మండల తహసీల్దార్ సుధాకర్, నరసింహారావు, రేషన్ డీలర్ అబ్బూరి వెంకటేశ్వర్లు, మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న వివా విద్యార్థుల "రోబోటిక్స్" ప్రాలిటిక్స్ ఎక్స్ప్రో



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వివా ది స్కూల్ నందు ఎడ్యూటెక్ ఇన్నోవేషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ ప్రాజెక్ట్ ఎక్స్పో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటర్ నెట్ ఆఫ్ థింక్స్. 3డీ ప్రింటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యార్థులు రూపొందిచిన నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వాస్తవ ప్రపంచ సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేలా సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలతో 55 వినూత్న ప్రాజెక్టలను ఈ ఎక్సపోలో ప్రదర్శించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా హ్యాండ్ రైటింగ్ మెషిన్, స్మార్ట్ మిర్రర్, రైతులకు ఉపయోగపడేలా ఆటోమేటిక్ ప్లాంట్ వాటరింగ్ సిస్టమ్ లు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో పాల్గొని ప్రాజెక్టు లను రూపొందించిన విద్యార్థులను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, తల్లిదండ్రులు అభినందించారు. ఈ సందర్భంగా వివా ప్రిన్సిపల్ చదలవాడ సరళ మాట్లడుతూ వివా స్కూల్ ఆధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించేందుకు గాను వారిలోని నైపుణ్యాలను పెంపొందించేలా ప్రాజెక్ట్స్ ఎక్స్ పో నిర్వహించడం జరిగిందని తెలిపారు. సృజనాత్మకత, సాంకేతికతతో విద్యార్థులు అద్భుత ప్రాజెక్టులను రూపొందించారని అన్నారు. ఎడ్యుటెక్ ఇన్నోవేషన్ ప్రతినిధి కె. కళ్యాణ్ మాట్లడుతూ భవిష్యత్ సాంకేతికతను విద్యార్థులకు అందించేలా 6 నుండి 9వ,తరగతి విద్యార్థులకు ప్రోగ్రామ్ రూపకల్పన చేయడం జరిగిందనీ, ఈ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు మిషన్ లెర్నింగ్, ఐఓటి, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి సాంకేతికత పై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎలిటి కమాండర్ కె.ఎస్. రావు, సిబిఎస్ఈ సంధానకర్త జ్యోతి మెటిల్డా, పివైపి సంధానకర్త కే.మాధవి, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ లో టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

**నరసరావుపేట, మేజర్నప్యూస్ :** ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంపై ఈరోజు లోక్ సభలో ప్రస్తావించడం జరిగింది. చేపల రైతులు మరియు ఫిష్ ఎంట్రప్రెన్యూలకు మద్దతు ఇవ్వడం కోసం తీసుకొచ్చిన ఈ పథకం లో ఫండింగ్ ఎక్కువ భాగం రాష్ట్ర ప్రభుత్వాలకు కేటాయించబడుతోంది, రైతులకు ఆశించిన స్థాయిలో లబ్ధి చేకూరడం లేదని కావున దీనిపై దృష్టి సారించాలని తద్వారా ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని అగ్రికల్చర్ మినిస్టర్ గారిని కోరడం జరిగింది.

# రైతుల వ్యతిరేక విధానాలపై పోరాటం : సీపీఐ




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈరోజు దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో 10వరోజు ప్రచార ఆందోళన కార్యక్రమాలు భాగంగా నరసరావుపేట 18 వ వార్డు అరండల్ పేట సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మరియు సిపిఐ ఉప్పలపాటి రంగయ్య సీనియర్ నాయకులు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల విడనాడాలని ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజా వ్యతిరేక విధానాల్ని పాల్పడుతుందని అదేవిధంగా కార్పొరేట్ శక్తులకి నరేంద్ర మోడీ గారు ఊడిగం చేస్తూ రాయితీలు కల్పిస్తూ సామాన్య సామాన్య మధ్యతరగతి ప్రజల పైన పెనుబారాలుమోపుతూ విద్య వైద్యం పేదలకు అందుబాటులో లేకుండా చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సిపిఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి ఏప్రిల్ 14 అంబేద్కర్ జయం సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని యావన్మంది ప్రజలు రైతులు కార్మికులు సిపిఐ చేసే పోరాటాల్లో భాగస్వామ్యులై ప్రజా కంటకుల పైన పోరాటం నిర్వహించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్ ఏరియా కార్యదర్శి ఎస్ దేవి కాలిక దీనమ్మ కొండమ్మస్వాతి చాందిని జ్యోతి సంధ్య అంకమ్మ వెంకాయమ్మ రమేషుతదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో అనేక ప్రయోజనాలు : ఘంటా




**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవరం గ్రామ పాఠశాలలో మంగళవారం 'రీడింగ్ ఈజ్ ఫన్' డే కార్యక్రమం నిర్వహిం చారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి పాఠశాల గ్రంథాల యంలో ఉన్న పుస్తకాలను ప్రదర్శించారు. పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ విద్యార్థులచే కథల పుస్తకాలను చదివించారు. పాఠశాల హెచ్ ఎం ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ వీడియో గేమ్ ఆడటం లేదా టెలివిజన్ చూడటం వంటి ఇతర వినోద రూపాల మాదిరిగానే పుస్తక పఠనం కూడా ఆనందదాయకంగా మరియు వినోదాత్మకంగా ఉంటుందని విద్యార్థులకు చూపించడం కోసం రీడింగ్ ఈజ్ ఫన్నీ డే రూపొందించబడింది అని తెలియజేశారు. హాస్యపు పుస్తకాలు, పజిల్స్ మరియు తమాషా కథలతో కూడిన పుస్తకాలను పరిచయం చేస్తూ చదవటం కూడా ఆధునిక వినోదం వలె సరదాగా ఉంటుందని పిల్లలకు చూపించడమే రీడింగ్ ఈజ్ ఫన్నీ డే లక్ష్యం అన్నారు. చదవటాన్ని పిల్లలకు ఒక పనిగా, విధిగా కాకుండా వివిధ కార్యక్రమాల రూపంలో చదవటాన్ని బహుమతిగా అందిస్తూ రీడింగ్ ఈజ్ ఫన్నీ డే లక్ష్య సాధనలో భాగస్వాములమవుదామని ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అత్యున్నతమైన డిజైన్లతో శంకర్ విలాస్ రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నిధులు మంజూరుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గారి చొరవ వలన ఎంఓఆర్టీ అండ్ హెచ్ 16-10-2024 న పరిపాలన అనుమతులు మంజూరు చేసిందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి కేంద్ర మంత్రి సంబంధిత శాఖల జిల్లా అధికారులతోను, ఇతర భాగస్వాములతోను సమావేశాలు నిర్వహించి అవసరమైన అనుమతులు మంజూరు చేయించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 24-02-2025 బ్రిడ్జ్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ చేసిందని, 28-02-2025 ఎన్హెచ్ మరియు సీఆర్ఎఫ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ టెక్నికల్ శాంక్షన్ చేయటంతో 10-03-2025 న టెండర్లు పిలవటం జరిగిందన్నారు. టెండర్ల టెక్నికల్ బిడ్ 28-03-2025 ఓపెన్ చేయగా ఇద్దరు బిల్డర్లు టెండర్లలో పాల్గొన్నారని, ఈ ఇద్దరు బిల్డర్లలో తక్కువగా కోట్ చేసిన బిల్డర్ కు త్వరలో పనులు ప్రారంభానికి అవార్డు పాస్ చేయటం జరుగుతుందన్నారు. శంకర్ విలాస్ వద్ద ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి కొంత మంది అనేక సందేహాలు తెలుపుతున్నారని, వాటికి సంబందించి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఉన్న వాహనాల రద్దీకి అనుగుణంగానే రైల్వే అధికారులు ఆర్వోబీ, ఆర్ యూ బీ నిర్మాణానికి అనుమతులు జారీ చేస్తారన్నారు. ప్రస్తుతం శంకర్ విలాస్ వద్ద ఉన్న వాహనాల రద్దీకి అనుగుణంగా ఆరు లైన్ల ఆర్వోబీ నిర్మించాల్సి ఉందని, కాని భూసేకరణ వలన భవన యజమానులకు నష్టం జరుగుతుందన్న ఉద్దేశ్యంతో, నాలుగు లైన్లు మాత్రమే నిర్మించటం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు ఉన్న ప్రాంతాల్లో ఉన్న ట్రాఫిక్ కు అనుగుణంగా ఆర్ యూ బీ లు నిర్మిస్తారని, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా వాహనాలు రద్దీ ఉన్న ప్రాంతాల్లో రైల్వే శాఖ ఆర్వోబీల నిర్మాణానికే అనుమతులు మంజూరు చేస్తుందన్నారు. కొన్ని ప్రాంతాల్లో కంకరగుంట రైల్వే లెవల్ క్రాసింగ్ తరహాలో ఆర్వోబీ, ఆర్ యూబీ నిర్మాణం చేయటం జరుగుతుందన్నారు. అయితే ముందుగా ఆర్వోబీ నిర్మించిన తరువాత మాత్రమే ఆర్ యూ బీ నిర్మాణానికి సాంకేతికంగా అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో అవసరమైతే శంకర్ విలాస్ ఆర్వోబీ వద్ద ఆర్ యూ బీ నిర్మించేందుకునే విధంగా నూతన బ్రిడ్జ్ డిజైన్లు రూపొందించటం జరిగిందన్నారు. అదే విధంగా నగరపాలక సంస్థ మాస్టర్ ప్లాన్ ప్రకారం 120 విస్తీర్ణం ప్రతిపాదిత రైట్ ఆఫ్ వే ఆధారంగా బ్రిడ్జ్ కి ఇరువైపుల సర్వీస్ రోడ్లు 23 అడుగుల వెడల్పుతో నిర్మించటం జరుగుతుందన్నారు. హిందూ కళాశాల సర్కిల్ వరకు బ్రిడ్జ్ నిర్మించటం వలన అక్కడ 100 మీటర్ల వ్యాసార్థంతో ఒక రోటరీని నిర్మించాల్సి ఉంటుందని, దీనికి చాలా భూ సేకరణ అవసరమవుతుందని, లేకపోతే హిందూ కళాశాల జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందన్నారు. రైళ్ళ రాకపోకలు, రైల్వే విద్యుత్ తీగల భద్రత, రైల్వే శాఖ ప్రమాణాల దృష్ట్యా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ఎత్తు 9 మీటర్లు డిజైన్ చేయటం జరిగిందన్నారు. బ్రిడ్జ్ వాలు (స్లోప్) సైతం జాతీయ రహదారి నిబంధనల ప్రకారమే వాహనాల ప్రయాణానికి అనుకూలంగా డిజైన్ చేయటం జరిగిందన్నారు. ఆర్వోబీ నిర్మాణానికి సేకరించి భూములకు పరిహారం భూసేకరణ చట్టం ద్వారా కాకుండా టీడీఆర్ బాండ్లు వలనే భవన యజమానులకు ప్రయోజనం జరిగే అవకాశం ఉందన్నారు. పట్టణాలలో భూసేకరణ చట్టం ద్వారా కేవలం ప్రస్తుత భూమి విలువకు అదనంగా 100 శాతం మాత్రమే పరిహారం ఇవ్వటానికి నిబంధనలు వర్తిస్తాయని, ఇతర ప్రాంతాల్లో భూసేకరణకు చెల్లించినట్లు రెండు, మూడు రెట్లు అదనంగా ఇవ్వటం కుదరదన్నారు. టీడీఆర్ బాండ్లు ఇవ్వటం ద్వారా భవన యజమానులు వారి భవనాలను అభివృద్ధి చేసుకోవటానికి, టీడీఆర్ బాండ్లు ఇతరులకు అమ్ముకోవటం ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందే అవకాశం ఉందన్నారు. ఈ విషయంపై నగరపాలక సంస్థ కమిషనర్ ఇటీవల భవన యజమానులతో సమావేశం నిర్వహించి వివరించటం వలన కోర్టుకు వెళ్లిన ఆరుగురు తిరిగి వచ్చి అంగీకార పత్రం ఇవ్వటం జరిగిందని, మరో ఆరుగురు అంగీకార పత్రం ఇవ్వటానికి సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి కాంట్రాక్టర్ కు 24 నెలలు గడువు విధించటం జరిగిందని, పనులు ప్రారంభించిన ఐదు నుంచి ఆరు నెలలు వరకు బ్రిడ్జ్ పై రాకపోకలకు ఇబ్బంది ఉండదని, తరువాత మాత్రమే వాహనాల రాకపోకలను నిలిపివేయటం జరుగుతుందన్నారు. బ్రిడ్జ్ నిర్మాణం వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నగరపాలక సంస్థ, పోలీస్ శాఖ ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలుగా గుర్తించిన రహదారులను పూర్తి స్థాయిలో విస్తరించి, ఆక్రమణలు తొలగించి వాహన దారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు కొంత ఇబ్బందులు ఉంటాయని, సాధ్యమైనంత వరకు ప్రజలకు, ఆ ప్రాంతంలోని భవన యజమానులకు ఇబ్బందులు లేకుండా శంకర్ విలాస్ బ్రిడ్జ్ ను నిర్మించేలా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని ప్రజలు సహకారం అందించాలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ శంకర్ విలాస్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం సమయంలో తూర్పు నియోజకవర్గం నుంచి పశ్చిమ నియోజకవర్గంకు వాహనాల రాకపోకలకు ప్రత్యేకంగా ప్రత్యమ్నాయ మార్గాలతో రూట్ ప్లాన్ సిద్దం చేయటం జరిగిందన్నారు. కొత్తపేట శివాలయం వైపు వాహనాలు మూడువంతెల నుంచి, నల్లచెరువు, ఎత్తురోడ్డు సెంటరు వైపు వాహనాలు, లాలాపేట, పాత గుంటూరు వైపు వాహనాలు హిందూ కళాశాల సెంటరు నుంచి కంకర గుంట ఆర్వోబీ, ఆర్ యూ బీ నుంచి పశ్చిమ నియోజకవర్గం వచ్చేలా రూట్ ప్లాన్ సిద్దం చేయటం జరిగిందన్నారు. అమరావతి నుంచి వచ్చే భారీ వాహనాలు , బస్సులు చిల్లీస్ సెంటరు నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు మీదుగా బస్టాండ్ వైపుకు మరలించటం జరుగుతుందన్నారు. లక్ష్మీపురం, కొరిటెపాడు, గుజ్జన గుండ్ల, ఎస్వీఎన్ కాలనీ వైపు నుంచి వాహనాలు కంకర గుంట ఆర్వోబీ, ఆర్ యూ బీ నుంచి తూర్పు నియోజకవర్గం వైపు వెళ్ళేలా ప్లాన్ సిద్దం చేయటం జరుగుతుందన్నారు. బ్రిడ్జ్ నిర్మాణం ప్రారంభమై 24 నెలల్లో పూర్తి అవుతుందని, పనులు ప్రారంభించిన ఐదు నెలలు వరకు ట్రాఫిక్ మళ్లింపు అవసరం ఉండదని తెలిపారు. దీనికి అనుగుణంగా ప్రత్యమ్నాయ రహదారులను అభివృద్ధి చేయటంతో పాటు ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు పోలీసులను నియమించటం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ మళ్లింపు ప్లాన్ కు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగేలా పూర్తి స్థాయిలో రూట్ మ్యాప్ పై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తామన్నారు. ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ శంకర్ విలాస్ వద్ద ఆర్వోబీ సాయిల్ టెస్ట్ ఫలితాలు, బ్రిడ్జ్ మీద ప్రయాణించే వాహనాల బరువుకు అనుగుణంగా పిల్లర్లు డిజైన్ చేయటం జరిగిందన్నారు. బ్రిడ్జ్ నాలుగు లైన్ల రహదారి డివైడర్, ఫుట్ పాత్ లతో కలపి 21.550 మీటర్ల వెడల్పుతో 930 మీటర్ల పొడవుతో నిర్మించటం జరుగుతుందన్నారు. పోర్టల్ టైపు పిల్లర్స్ (అమరావతి రోడ్డు వైపు 6 , హిందూ కళాశాల సెంటరు వైపు 7 ) ఆఫ్ స్పాన్ ఒక్కటీ 23 మీటర్లు మొత్తం 299 మీటర్లు, రైల్వే లైను పరిధిలో బో %-% ష్ట్రింగ్ గిడ్డర్ బ్రిడ్జ్ 64 మీటర్లు, అమరావతి రోడ్డు వైపు నాలుగు సింగిల్ పిల్లర్లు 92 మీటర్లు, హిందూ కళాశాల సెంటరు వైపు నాలుగు సింగిల్ పిల్లర్లు 92 మీటర్లు, అమరావతి రోడ్డు వైపు ఆర్ ఈ వాల్ 215 మీటర్లు, హిందూ కళాశాల వైపు ఆర్ ఈ వాల్ 168 మీటర్లు నిర్మిస్తారన్నారు.

# ఉపాధి హామీ నిధులతో పశువుల కోసం నీటి తొట్టెల నిర్మాణం


(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన వివరాలను వెల్లడించారు.

**పశువుల నీటి నిల్వ తొట్టెలపై సంక్షిప్త సమాచారం**

రాష్ట్రంలో వ్యవసాయ ఆదాయంతోపాటు పాడి పరిశ్రమ ముఖ్యమైన ఆదాయ వనరులలో ఒకటి. కానీ రైతులు తమ పశువులు/మేక/గొర్రెలకు అవసరమైన గడ్డి, తాగు నీటిని అందించడంలో ఇబ్బందిపడుతున్నారు. గ్రామంలోని పశువులు, మేకలు, గొర్రెలకు తాగు నీటి సమస్యను పరిష్కరించడానికి పశువుల నీటి తొట్టెలను ఉపాధి హామీ నిధులతో నిర్మించడానికి ప్రణాళిక సిద్ధం చేశాం. రాష్ట్రంలో 12,500 పశువుల నీటి తొట్టెలు నిర్మాణం అవసరాన్ని పశుసంవర్ధక శాఖ గుర్తించింది. ఉపాధి హామీ నిధుల ద్వారా 12,500 పశువుల తొట్టెలు నిర్మాణం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సంకల్పించింది. ఒక నీటి తొట్టెకు రూ. 45, వేలు ప్రకారం మొత్తం అవసరమైన నిధులు రూ. 56.25 కోట్లు. పశువులు మేత మేసి ఇంటికి తిరిగి వచ్చే మార్గం లో నీరు తాగేందుకు పశువుల నీటి తొట్టిలను ఏర్పాటు చేయాలి. పశువుల నీటి తొట్టిల నిర్మాణం కోసం రెండు రకాల డిజైన్లను అనుసరించాలి. టైప్-1 పశువులకు మాత్రమే మరియు టైప్-2 పశువులు, మేకలు/గొర్రెలకు. టైప్-1 : 4.55 మీ x 1.55 మీ x 0.60 మీ. కొలతలతో ఒకే నీటి తొట్టి ఉంటుంది. నీటి నిల్వ సామర్థ్యం దాదాపు 3500 లీటర్లు , సుమారు 100 పశువుల తాగునీటి అవసరాన్ని తీరుస్తుంది. టైప్-2 రెండు తొట్టెలతో ఉంటుంది, 3 మీ x1.55 మీ x 0.60 పశువులకు 2300 లీటర్ల సామర్థ్యంతో మరియు 1.50 మీ x 1.55 మీ x 0.45 మీ. మేకలు/గొర్రెలకు 1000 లీటర్ల సామర్థ్యంతో ఉంటుంది మరియు సుమారు 65 పశువులు మరియు 65 మేకలు/గొర్రెలకు తాగు నీటి అవసరాన్ని తీరుస్తుంది. రాష్ట్రంలోని 12500 పశువుల తొట్టెలకు 2025 ఏప్రిల్ 1న భూమి పూజ జరిగింది. మంత్రులు, ఎమ్మెల్సీలు/ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు భూమి పూజలో పాల్గొన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ -పలుచోట్ల గ్రామంలో పశువుల నీటి నిల్వ తొట్టె నిర్మాణ పనుల భూమి పూజలో పాల్గొన్నారు.

## కాలువలో దూకి వీఆర్ఓ ఆత్మహత్య



**బొల్లాపల్లి మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలంలో రేమిడిచర్ల గ్రామంలో వీఆర్వో కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న కోటయ్య (50) చిలకలూరిపేటలో ఉంటున్న తన మనవరాలిని పండుగకు తీసుకుని వస్తానని మార్చి 29న ఇంటి నుంచి వెళ్లాడు. అనంతరం కారంపూడి సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద నిలబడి కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేసి కాలువలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

## కాలువలో పడి బాలుడు మృతి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ప్రమాదంలో బాలుడు మృతి చెందిన సంఘటన వివరాలు. పోలీసుల కథనం ప్రకారం గుంటూరు మంగళదాస్ నగర్ ఒకటో లైన్ ప్రస్తుతం పాత గుంటూరు రైల్వే వద్ద నివాసం ఉంటున్న షేక్ వహీదా పెద్ద కుమారుడు షేక్ జానీ(18) మంగళవారం మధ్యాహ్నం తన స్నేహితులతో మండల పరిధిలోని తక్కెళ్ళపాడు కాలువ వద్దకు వెళ్లినట్లు తెలిపారు. అనంతరం కాలువొడ్డుపై కూర్చున్న మృతుడు కాలు జారి కాలువలో పడి మృతి చెందినట్లు తెలిపారు. తల్లి వహీదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని ఎస్హెచ్ఓ టిపి. నారాయణస్వామి తెలిపారు

## పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలం బుచ్చి పాపన్న పాలెం గ్రామానికి చెందిన పోతులూరి సుబ్బారెడ్డి మనవరాలు అనగా పోతులూరి వెంకట రెడ్డి కుమార్తె పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పచ్చ రవీంద్రబాబు , పొనుగోటి వెంకటరావు, పడాల హనిమిరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్, సీనియర్ నేతలకు దేశం తమ్ముళ్ళు సత్కారం

**మంగళగిరి, మేజర్ న్యూస్:**
మంగళగిరి గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కమిటీ కార్యాలయంలో టీడీపీ నాయకులు గోవాడ దుర్గారావు ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వంచే ఉగాది పురస్కారం పొందిన సీనియర్ జర్నలిస్ట్ అవ్వారు శ్రీనివాసరావు, టీడీపీ సీనియర్ నాయకులు ఎండి ఇబ్రహీం, వెలగపాటి విలియం లను దేశం తమ్ముళ్లు ఘనంగా సత్కరించారు. శ్రీనివాస రావు, ఇబ్రహీం, విలియంలను నాయకులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిజంలో విశిష్ట సేవలందిస్తున్న శ్రీనివాస రావును ప్రభుత్వం గుర్తించి ఉగాది పురస్కారం అందజేయ డం సంతోషంగా ఉందన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న ఇబ్రహీం, విలియం లను సత్కరించు కోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు భైరబోయిన శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, పొన్నగంటి చిన్నారావు గోసాల రాఘవ, గల్ఫ్ సుభాని, ఎండి రఫీ, జమ్మల శ్రీనివాసరావు, వాకా మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# వేసవిలో పశువులకు నీటికుంటలు ఉపయుక్తం

## - ఎమ్మెల్యే డా.చదలవాడ వెల్లడి



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**
రానున్న వేసవిలో పశువులకు నీటి కొరత లేకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నీటి నిల్వల కుంటలు ఏర్పాటు చేస్తున్నట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చెప్పారు. మంగళవారం గురవాయపాలెంలో నీటి కుంటల ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అరవిందబాబు తానే స్వయంగా గుణపం చేతబూని నీటి కుంట తవ్వకాల పనులకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇప్పటికే రైతులు వ్యవసాయం చేసుకొనుట కొరకు సేద్యపు నీటికుంట (ఫారం పాండ్)ను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పశు వులకు వేసవికాలంలో దాహం తీర్చడానికి నీటికుంటలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.
కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే పల్లెలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేలా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, టీడీపీ జనసేన బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 14న సామాజిక న్యాయ రాజ్యాధికార సాధన పై సదస్సు




**గుంటూరు,రూరల్ మేజర్ న్యూస్:**
భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్రీయ మహాజన సమితి ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు ఆలా హాస్పిటల్ ప్రక్కన ఉన్న మదర్ తెరిసా కమ్యూనిటీ హాల్ నందు సామాజిక న్యాయసాధన, రాజ్యాధికార సాధన సదస్సు జరగనున్నట్లు రాష్ట్రీయ మహాసభ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కంభం ఆనందకుమార్ వెల్లడించారు. మంగళవారం లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కార్యక్రమానికి సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆనందకుమార్ మాట్లాడారు. ఈనెల 14వ తేదీన రాజ్యాధికార సాధన ర్యాలీ లాడ్జి సెంటర్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరుతుందని, అరండల పేట పోలీస్ స్టేషన్, లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం మీదుగా మదర్ తెరిసా కమ్యూనిటీ హాల్ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ వాదులు అందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆనందకుమార్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బండ్లమూడి స్టాలిన్, పిల్లి రాంబాబు, బండి అమర్, గర్నెపూడి యోహాను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సకాలంలో పింఛన్లు అందజేత - ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్**
దుగ్గిరాల మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటో తేదీన సచివాలయ సిబ్బంది చేత పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని దుగ్గిరాల ఎంపీడీవో ఏ .శ్రీనివాసరావు తెలిపారు.
మంగళవారం మండల గ్రామాల్లోని పింఛను దారులకు సకాలంలో పింఛలను అందించినట్లు తెలిపారు. మండలంలో 9,1 08 పింఛన్లు ఉన్నాయని, దీనికిగాను మూడు కోట్ల 85 లక్షల ఎనిమిదివేల తొమ్మిది వందల రూపాయలు ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో దుగ్గిరాల పంచాయతీ సెక్రెటరీ కె. వివేకానంద, సచివాల యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు పట్టాభిషేకం

- పేదరికం నిర్మూలన దిశగా నారా లోకేష్ అడుగులు.
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేష్.
- నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల.
- మొదటి దశ లో మూడు వేల పట్టాల పంపిణీ కి రంగం సిద్ధం.
- మన ఇల్లు - మన లోకేష్ పేరుతో ఏప్రిల్ మూడు నుండి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం.



**మంగళగిరి మేజర్ న్యూస్:**
లోకేష్ హామీ ఇస్తే నెరవేరినట్టే.. మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. ఎంతో మంది నాయకులు హామీ ఇచ్చారు కానీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారం చేస్తూ నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీ తో మంగళగిరి ప్రజలు నారా లోకేష్ ను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుండే నారా లోకేష్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దిశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పనిచేస్తున్నారు. ఎన్నికల ముందు లోకేష్ ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇల్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది నాయకులు వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందినా ఆ హామీ అమలుకు కనీస కృషి చేసింది లేదు. కానీ ఇప్పుడు



పరిస్థితి మారింది మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేష్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణ లో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుండి వివిధ శాఖల తో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇల్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను నారా లోకేష్ స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇల్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేసారు నారా లోకేష్. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు నారా లోకేష్. పట్టాల పంపిణీతో పేదలకు భరోసా లభించనుంది. ఏప్రిల్ 3 న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో అందజేయనున్నారు. నారా లోకేష్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 తేదీ నుండి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదిక పై లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు.
ఏప్రిల్ 4 న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నారా లోకేష్ ఇల్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 7 న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 8 న రత్నాల చెరువు, మహానాడు-2 కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు, ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12 న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేష్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీ కి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనాయకులు, నారా లోకేష్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## యర్రబాలెం డాన్ బోస్కో వద్ద చకచకా సాగుతోన్న ఏర్పాట్లు

మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధి యర్రబాలెం డాన్ బోస్కో ఉన్నత పాఠశాల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో పట్టాల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు ఆవల రవికిరణ్ పర్యవేక్షణలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు తోట పార్థ సారథి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జావ్వది కిరణ్ చంద, ఎర్రగుంట్ల భాగ్య రావు, గోశాల రాఘవ, మాదాల రమేష్, మద్ది యేసు బాబు, కొత్త శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పరిశీలించారు.

## కెఎల్ యులో ఘనంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండురోజుల అంతర్జాతీయ సదస్సు మంగళవారం నాడు ఘనంగా ముగిసింది. పర్యావరణ హితమైన పరిజ్ఞానంతో భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని, సాంకేతిక పరిజ్ఞానంలో స్థిరమైన పురోగతులు సాధిస్తున్నట్లు ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ బ్రెస్సియా ప్రతినిధి డాక్టర్ మోనుబైతా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రకాల నూతన ఆవిష్కరణలను వివరించారు. కెఎల్ యు వైస్ ప్రిన్సిపాల్, ఈసీఈ వి భాగాధిపతి డాక్టర్ సుమన్ మాలోజీ మాట్లాడుతూ ఈ సదస్సుకు చైనా, తైవాన్, ఇటలీ, ఇండియాలోని ఐఐటీ, ఐఐఐటీ, ఎన్ఐటీల నుంచి మొత్తం 176 మంది ప్రతినిధులు హాజరై ప్రసంగించినట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పర్యావరణానికి హాని కలిగించని పరిజ్ఞానంలో తాజా పురోగతులు భవిష్యత్ తరాలకు మేలు చేస్తాయని, పునరుత్పాదక శక్తి వనరులను మెరుగుపరచటం, వ్యర్థాలను తగ్గించటం, కాలుష్యాన్ని తగ్గించటం ద్వారా వాతావరణ తాపాన్ని నివారించడం వంటి లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని బెంగళూరులోని ఇస్రో శాస్త్రవేత్తలు రాజా వి.ఎల్.ఎన్. శ్రీధర్ లు తెలియచేశారు. నానో టెక్నాలజీ, పునరుత్పాదక శక్తి, హరిత రసాయన శాస్త్రం, రీసైక్లింగ్, స్మార్ట్ గ్రిడ్లు, కార్బన్ క్యాప్చర్ ని వినియోగించుకోవటం ద్వారా స్థిరమైన టెక్నాలజీలో సంచలనాత్మకమైన పురోగతిని ప్రస్తావించారు. సాంకేతిక పరిష్కారాలను ప్రోత్సహించటంలో ప్రాముఖ్యతను ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ బీటీపీ.మాధవ్, సలహాదారులు డాక్టర్ సంతోష్ వివరించటంతోపాటు సదస్సులో పోస్టర్ ప్రదర్శనలు, సాంకేతిక చర్చలు, కెఎల్ యులోని నానో టెక్నాలజీ రీసెర్చ్ గ్రూప్,నానో మెటీరియల్స్, బయో సెన్సార్లు ప్రదర్శించినట్లు తెలిపారు. హాజరైనవారికి సర్టిఫికెట్లు ప్రదానం చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్దసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, . కెఎల్ యు వైస్ ప్రిన్సిపాల్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లఘు చిత్రాలకు కెఎల్ యు అవార్డులు



**తాడేపల్లి,మేజర్ న్యూస్:**

వడ్డేశ్వరం కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జరిగిన సినీఫిలియా 2025 జాతీయ స్థాయి ఫిలిం ఫెస్టివల్ లో ప్రధర్శించిన ఉత్తమ లఘు చిత్రాలకు మంగళవారం నాడు వర్శిటీలోని లలిత కళల విభాగంలోని స్టూడియోలో పురస్కారాలను అందజేసినట్లు లలిత కళల విభాగాధిపతి డాక్టర్ సుభాష్ యలవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిలిం మేకింగ్, ఫోటో గ్రఫీ, ప్రొడక్షన్ డిజైన్ లలో విద్యార్థుల ప్రతిభను చాటిచెప్పే ఉత్సాహభరితమైన వేదిక జాతీయ స్థాయి ఫిల్మ్ ఫెస్టివల్ ను కెఎల్ యూనివర్శిటీలోని ఘనం నిర్వహించామన్నారు. కెఎల్ ఉద్యోగాల కల్పన డీన్ డాక్టర్ ఎన్.బివి. ప్రసాద్ స్టూడెంట్ మ్యాగజైన్ క్యాన్వాస్ 2025 ను విడుదల చేశారన్నారు. వాటిలో తెలివైన కథనాలు, ఫోటోగ్రఫీ, చలనచిత్ర విమర్శలు ఉన్నాయన్నారు. తొలి రోజు లఘు చిత్రాల స్క్రీనింగ్ల తరువాత లఘు చిత్రాల ప్రదర్శన జరిగిందన్నారు. ఈ ఫిలిం ఫెస్టివల్ కు దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థి చిత్ర నిర్మాతలు తాము రూపొందించిన కథా నైపుణ్యాలను ప్రదర్శించారని తెలిపారు. అనంతరం లఘు చిత్రాల నిర్మాణంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్దులకు అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్దసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, లలిత కళల విభాగాధిపతి డాక్టర్ సుభాష్ యలవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ట్రాన్స్ జెండర్ దినోత్సవం



**నరసరావుపేట మేజర్ న్యూస్**

అంతర్జాతీయ ట్రాన్స్ జెండర్ దినోత్సవం ని పురస్కరించుకొని హాండ్స్ అఫ్ కంపాషన్ సంస్థ నందు అవగాహనా సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్ గారు మాట్లాడుతు సమజంలో ట్రాన్స్ జెండర్లు అనేక సవాళ్ళు, వివక్షత ఎదురుకొంటున్నారని, వారిని సమాజంలో మనతో సాటి వారిగా చూడాలని పిలుపునిచ్చారు. సమాన అవకాశాలు, హక్కులు వారికి ఉన్నాయని తెలియజేసారు. ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టం, 2019 అనేది ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల హక్కుల రక్షణ , వారి సంక్షేమం మరియు ఇతర సంబంధిత విషయాలను అందించే లక్ష్యంతో భారత పార్లమెంట్ చేసిన చట్టం అని దానిని సమా జంలో ప్రతి ఒక్కరు గౌరవించి వారి హక్కులను కాపాడలన్నారు. సుఖవ్యాధులు, హెచ్.ఐ.వి అరికట్టటంలో వారు కొడా భాగస్వామ్యులు కావటం మంచి పరిణామం అని అన్నారు. సౌమ్య నాయిక మాట్లాడుతూ హిజ్రాలలో ఐకమత్యం చాల అవసరమని, హింసాత్మక సంఘటనల జరగకుండా అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఎస్ఆర్‌కేటి చాందిని మాట్లాడుతూ ప్రాజెక్ట్ అందించే సేవలు పూర్తిగా అందుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు ఆర్థికంగా మరియు ఆరోగ్యంగా ఉండాలని తోటి కమ్యూనిటీ వారిని కోరారు. జగన్నకాలని అంకిత మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుకోవాలని ఈ విషయాలలో హాండ్స్ అఫ్ కంపాషన్ సంస్థ మాకు వెన్ను దన్నుగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆరోగ్య విషయాలలో సంస్థ తీసుకున్న శ్రద్దకు మన మందరము సంస్థ కు అన్ని విషయాలలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎం ఉదయ రాజు ,సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## మీరు భావితరాలకు ఆదర్శం మీ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం

**35 సంవత్సరాలు దీర్ఘకాలం పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఏ స్ ఐ పి. సురేంద్రనాథ్ బెనహర్ బాబు**



పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పి.సురేంద్రనాథ్ బెనహర్ బాబును పూలమాలలు, దుస్సాలు వాలతో ఘనంగా సన్మానించి, సత్కరించిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్ , ఇతర పోలీస్ అధికారులు. ఏ స్ ఐ 1339 పి. సురేంద్రనాథ్ బెనహర్ బాబు 1990 సం.లో పోలీస్ శాఖలో చేరి సుమారు 35 సం.ల సుదీర్ఘ సర్వీసును పూర్తి చేసి ఈరోజు ఉద్యోగ విరమణ పొందటం జరిగింది.పి బెనహర్ బాబు బెల్లంకొండ పీఎస్ నందు ఏ స్ ఐ గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందినారు.పోలీస్ శాఖలో ఎన్నో ఆటుపోట్లను దాటుకుని ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందటం చాలా సంతోషకంమైన విషయం. సుమారు 35 సం.రాలు వివిధ స్థాయిల్లో పోలీస్ శాఖకు సేవలందించడం సామాన్య విషయం కాదని,అప్పట్లో నక్సలిజం, అరకొర సదుపాయాలు, రవాణా సౌకర్యాల కొరత మొదలగు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ పొందటం ఎంతో సంతోషకరమైన విషయం అని ఎస్పీ తెలిపారు. తమ విధి నిర్వహణ కొరకు అనువైన వాతావరణం కలిపించి, తమకు సహకరించిన గౌరవ ఎస్పీకి మా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఉద్యోగ విరమణ పొందిన ఏ స్ ఐ పి. సురేంద్రనాథ్ బెన్హర్ బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు జె.వి. సంతోష్ (అడ్మిన్),శ్రీ వి.సత్తి బాబు (పరిపాలన),ఏ ఒ శ్రీ కె వి వి రామారావు ఏ ర్ డి స్ పి మహాత్మా గాంధీ రెడ్డి పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.మాణిక్యాల రావు హెూం గార్డ్ ర్ ఐ స్.కృష్ణ వెల్ఫేర్ ర్ ఐ ల్.గోపినాథ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలోని సమస్యలను పరిష్కరించాలంటూ - సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్**

దుగ్గిరాల మండలంలోని. పలు సమస్యలు. అపరిష్కృతంగా ఉన్నాయని తక్షణమే పరిష్కరించాలంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రెవిన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ,లంక భూముల రైతులకు పట్టాలి చ్చి పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .అనంతరం తాసిల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ మండలంలో ప్రజా చైతన్య యాత్ర ద్వారా అనేక సమస్యలు ప్రజల నుంచి విన్నవించడం జరిగిందన్నారు. మండలంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ,తద్వారా దోమలు బెడదకు ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ,తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అన్నారు .అసైన్డ్ భూముల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు.లంక భూములు సాగు చేసుకుంటున్న. రైతులకు పట్టా లేకపోవడం వల్ల ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం అందటం లేదని అన్నారు. మండల పార్టీ కార్యదర్శి జెట్టి బాలరాజు మాట్లాడుతూ మండలంలోనీ ప్రజల పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని చైతన్య యాత్రలో ప్రజల నుండి పలు అర్జీలను. ప్రజలు ఏకరువు పెట్టారని చెప్పారు. సమావేశంలో వై.స్టాలిన్,ఎం.నాగమల్లేశ్వరరావు, జి .శ్రీనివాసరావు, చిరంజీవి, పాములు, శేషగిరి, దాసరి విజయలక్ష్మి, మంచి కలపూడి పేద కొండూరు, గ్రామాలకి చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నరసరావుపేట పట్టణంలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

# పల్నాడులో ప్రకృతి వ్యవసాయం పై రైతుల్లో ఆసక్తి పెంచాలి

**- వ్యవసాయం గ్రామాల్లోకి ఉద్యమంగా తీసుకువెళ్లాలి**
**- పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే.అమల కుమారి**



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

పల్నాడు జిల్లాలోని 28 మండలాల్లో 222 వివో సంఘాల పరిధిలో 132 గ్రామపంచాయతీలో కొనసాగుతున్నటువంటి ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం విధానాలను రైతులకు సిబ్బంది అవగాహన కల్పించాలని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే. అమల కుమారి అన్నారు. మంగళవారం రావిపాడు రోడ్డులోని బృందావనం నందు సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-26 సంవత్సరంలో 82,619.54 ఎకరాల విస్తీర్ణంలో టార్గెట్ పెట్టుకోవడం జరిగిందని, (నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫార్మింగ్ ) మిషన్ లో భాగంగా మొదటగా 56 గ్రామాలు, రెండో విడుదల 64 గ్రామాలు మొత్తం 120 గ్రామాలను (న్ ఎం న్ ఫ్) కొత్తగా తీసుకోవడం జరిగిందన్నారు.ప్రస్తుతం రసాయనాలు వాడకుండా ప్రకృతి వ్యవసాయ విధానములో పంటలను పండించడం వలన మానవజీవకోటికి ఆరోగ్యాన్ని అందించే ఈ కార్యక్రమం అందరం భాగస్వామిలే! అందువలన విషపూరిత రసాయనాలు లేని ఆహారాన్ని అందించే దిశగా సిబ్బంది కృషి చేయాలని, ఖరీఫ్ ముందుగానే రైతన్నలు తమ పంట భూముల్లో ఖాళీగా ఉండకుండా 365 రోజులు పంటలతో కప్పి ఉంచే విధానంలో భాగంగా 30 రకాల విత్తనాలు బీజామృతం తో విత్తన శుద్ధి చేసి పొలంలో చల్లాలని, 45 రోజుల తర్వాత భూమిలో కలయదున్నట్టుందారా, భూమిలో మొక్కకు కావలసిన సూక్ష్మ పోషకాలు అభివృద్ధి చెంది కర్బన శాతం పెరిగి ప్రధాన పంటకు ఎటువంటి తెగుళ్లు రాకుండా కాపాడుతుందని, అదేవిధంగా పంట దిగుబడి పెరిగి రైతుకు ఖర్చు తగ్గుతుందని, ప్రధాన పంటతో పాటు పలు అంతర పంటలు వేయటం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని తెలిపారు. పల్నాడు జిల్లాలోని ప్రకృతి వ్యవసాయ గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి, 2025- 26 ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా, వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిసి ప్రకృతి వ్యవసాయం ముందుకు తీసుకెళ్లినందుకు ప్రతి ఒక్క రైతు వారికి ఉన్న భూమి విస్తీర్ణం మొత్తంలో పిఎండిఎస్ సాగు చేసే విధంగా అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి, రైతులకు అవసరమైన ఇన్పుట్స్, 31 రకాల విత్తనాల కిడ్స్, ఘనజీవామృతం, కషాయాలు గ్రామాల్లో అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలిపారు. గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు వారి ఇంటి పరిసర ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న భూముల్లో పెరటి తోటలు, 365 రోజులు పెరటి తోటలు, సూర్య మండలం, ఏటీఎం, మోడలను సాగు చేసే విధంగా మహిళలకు, రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. అడిషనల్ డీపీఎం ప్రేమ్ రాజు మాట్లాడుతూ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి గ్రామ సంఘం పరిధిలో ఎన్పీఎం షాపు ఉండే విధంగా సిబ్బంది చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎఫ్ఏలు నందకుమార్, సౌజన్య, సైదయ్య, మేరీ, అప్పలరాజు, ఆయా డివిజన్ల యూనిటీ ఇన్చార్జిలు సిబ్బంది, పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

**- ఆప్కాస్, ప్రైవేట్ ఏజెన్సీలు రద్దు చేయాలి ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి.**




**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ఆప్కాస్, ప్రైవేట్ ఏజెన్సీలు రద్దు చేయాలని ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి మల్లమ్మ సెంటర్, కూరగాయల మార్కెట్ మీదుగా తిరిగి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సిలార్ మసూద్ మాట్లాడుతూ నరసరావుపేట మున్సిపాలిటీలో శాశ్వత స్వభావం కలిగిన పనులను నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగం కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా లోకల్ ఏజెన్సీలకు అప్పజెబితే కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. 2023 డిసెంబర్ లో జరిగిన 17 రోజుల సమ్మె ఒప్పందాలకు జీఓ విడుదల చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన పట్టణీకరణ, జనాభాకు తగ్గట్టుగా కార్మికుల సంఖ్యను పెంచకపోవడంతో పని భారం పడుతుందని దీంతో తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాకు తగ్గట్టుగా కార్మికుల సంఖ్య పెంచాలన్నారు. గత 6 ఏళ్లుగా నరసరావుపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న సుమారు 40 మంది కార్మికుల చేత నెల మొత్తం పని చేయించుకుంటూ 10 నుండి 15 రోజులకు వేతనాలు ఇవ్వడం విడ్డూరమని వారికి చేసిన అన్ని రోజులకు ఆప్కాస్ ద్వారా వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో మిగతా పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను కలుపుకొని ఉద్యమిస్తామని స్పందించకపోతే మెరుపు సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి యోహాన్, పిట్ట ఏసు, జీవరత్నం, వీరకుమార్, విజయలక్ష్మి, నరసింహారావు, నవీన్ కుమార్, ఉప్పల్లి రాజు, శ్రీను, ఇంద్రయ్య, దేవదానం, లత, నాగమణి, జొన్నలగడ్డ వీరమ్మ, మల్లేశ్వరి, సమాధానం, శివ కుమారి, నాగరాణి, ఖాదర్ వలీ, జగన్నాథం, పత్రా కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మురికిపూడికి ఉగాది పురస్కారం



**పెదకాకాని, మేజర్ న్యూస్:-**

రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాలలో మండలం కేంద్రమైన పెదకాకాని అంబేద్కర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మురికిపూడి దేవపాల్ సేవా రంగంలో ఎంపికై రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం అందుకున్నారు. గత ఆదివారం విజయవాడ లోని తుమ్మలపల్లి ఆడిటోరియంలో జరిగిన ఉగాది సంబరాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా దేవపాల్ మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి తాను చేసిన సేవ కార్యక్రమాలు అనాథ సేవ, మహిళా సాధికారత, అక్షరాశ్యత కార్యక్రమాలు, కరోనా సమయములో చేసిన సేవలు, ఈ మధ్య కాలములో వచ్చిన వరదలలో చేసిన సేవా కార్యక్రమాలు, ఉద్యోగ నాయకునిగా సమస్యలుపై ప్రాతినిధ్యం చేసిన కార్యక్రమాలు పరిశీలించి నన్ను ఈ పురస్కారం నకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ప్రభుత్వంనకు ఈ సందర్భంగా నాకు రాష్ట్ర వ్యాప్తంగా అభినందనలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దేవపాల్ ను మండల విద్యా శాఖధికారులు సత్యనారాయణ మూర్తి, శంకరరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గనిపిశెట్టి కాళిదాసు, మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డీకే.సుబ్బారెడ్డి, కుటుంబరావు, ఆనందరావు, శ్రీనివాసరెడ్డి, కొండూరి లింకన్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఏపీ ఐసెట్ 2025 ఫ్రీ ఆన్లైన్ కోచింగ్ పోస్టల్ ఆవిష్కరణ

**పోస్టర్లను ఆవిష్కరించిన వైస్ ఛాన్సలర్ కే.గంగాధర్**



ఏ ఎన్ యు /పెదకాకాని మేజర్ న్యూస్ :-ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ పరిపాలన భవనం వీసీ ఛాంబర్ నందు ఏపీ ఐసెట్ 2025 ఫ్రీ ఆన్లైన్ కోచింగ్ పోస్టర్ను వైస్ ఛాన్లర్ ప్రొఫెసర్ కే. గంగాధర్ ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ ఆన్లైన్ ట్రైనింగ్ ఐ కేర్ అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సంయుక్తంగా ఏప్రిల్ 2వ,తేదీ నుండి మే 4వ, తేదీ వరకు ప్రతిరోజు సాయంత్రం గం.6 నుండి గం.8 వరకు జరుగుతుందని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ తౌసిఫ్ అహ్మద్ తెలిపారు.ఐ కేర్ అకాడమీ ఫౌండర్ ఈ. దుర్గా నరేష్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా 100% సిలబస్ తో పాటు, ప్రాక్టీస్ టెస్ట్, ప్రతి అంశం మీద చర్చ, షార్ట్ కట్ స్ట్రాటజీస్, టైం మేనేజ్మెంట్ అత్యధిక మార్కులు సాధించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. వీసీ మాట్లాడుతూ ఈ ఉచిత ట్రైనింగ్ ను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని సీట్లు సాధించాలని విద్యార్థులకు సూచించారు . కార్యక్రమంలో రక్తార్ ప్రొఫెసర్ రత్న శిలామణి ,రిజిస్టర్ ప్రొఫెసర్ జి. సింహాచలం , ఐ కేర్ అకాడమీ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ జి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విరచిత స్వప్న సాగరం నవల ఆవిష్కరణ



**ఏ ఎన్ యు /పెదకాకాని మెజర్ న్యూస్:-**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో ఆచార్యునిగా సేవలందిస్తున్న ప్రముఖ రచయిత ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి "స్వప్న సాగరం" నవలను రచించారు. భారత దేశంలోనే తొలి ద్వితీయ పురుష రచనా శైలిలో వెలువరించిన ఏకైక నవలగా ఈ "స్వప్న సాగరం" నవల.ఈ నవలను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు ఆవిష్కరించి తొలిప్రతులను వర్సిటీ రెక్టార్ ఆచార్య కే.రత్నషీలా మణి, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం,ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రాచార్యులు ఆచార్య ఎం సురేష్ కుమార్ లకు అందించారు. ఈ సందర్భంగా ఆచార్య నాగార్జునయూని వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సర్వీస్ కమిషన్ గ్రూప్ వన్ ఉద్యోగాన్ని కాదని వర్సిటీలో ఆచార్యునిగా సేవలందిస్తూ తన రచనలతో సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్న ఆచార్య గుజ్జు చెన్నారెడ్డి సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు.ఈ సందర్భంగా వర్సిటీ రెక్టార్ ఆచార్య కె రత్నషీలామణి మాట్లాడుతూ ఆచార్య చెన్నారెడ్డి సాహిత్య రంగంలో చేస్తున్న రచనలు చారిత్రక పరిశోధనాత్మకంగా సాగుతూ వర్తమాన పరిస్థితులపై భవిష్య దిక్సూచిగా ఉంటాయని ప్రశంసించారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం మాట్లాడుతూ చెన్నారెడ్డి ఇప్పటికే 215 పరిశోధక వ్యాసాలు రాసి తన ఆధ్వర్యంలో 42 డాక్టరేట్లను పూర్తి చేయించారని విద్యారంగం పై మక్కువతో రచనలపై అభిలాషతో ఎన్నో రచనలు సైతం చేస్తున్నారని కొనియాడారు. ఆర్ట్స్ కామర్స్ లా కళాశాల ప్రాచార్యులు ఆచార్య ఎమ్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆచార్య చెన్నారెడ్డి "సిక్కోలు కథలు", "మరో మహాత్మ","లండన్ టు అమరావతి" కాగా మూడవ నవల "స్వప్న సాగరం" రచించారని ప్రతీ ఒక్కరూ ఈ నవలలను చదివి తమ జీవన విధానాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. నవలా రచయిత ఆచార్య జి చెన్నారెడ్డి మాట్లాడుతూ విశాఖపట్టణం లో రవి సాగర్ అనే బి ఏ చివరి సంవత్సరం విద్యార్థి , ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తన సహచర విద్యార్థులతో ఉన్న స్మృతులను చెప్పడమే ఈ స్వప్న సాగరం నవల నేపథ్యమని వివరించారు.ఈ పుస్తకావిష్కరణ మహోత్సవంలో వర్సిటీ ఎ ఇ కృష్ణ,డాక్టర్ బసవేశ్వర రావు ,డాక్టర్ అచ్చిబాబు,పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల నీటికుంటల పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట మండలం గురువాయపాలెం గ్రామం నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో భాగంగాపశువుల కొరకు నీటి నిల్వలా నీటికుంటాలను ఏర్పాటుకు పూజా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని కొబ్బరికాయ కొట్టి నీటి కుంటాను తోవ్వారు అనంతరం ఎమ్మెల్యే డా"చదలవాడ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇప్పటికే రైతులు వ్యవసాయం చేసుకొనుట కొరకు సేద్యపు నీటికుంట (ఫారం పాండ్) ను ఏర్పాట్లు చేస్తున్నట్టు అదేవిదంగా పశువులకు వేసవికాలంలో దాహం తీర్చడానికి నీటికుంటాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే పల్లెలకు పూర్వ వైభవాన్ని తీసుకొస్తున్నట్టు తెలిపారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే విధంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు రైతులు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో పారిశుధ్య కార్యక్రమంఈ రోజు నరసరావుపేట 11 వ వార్డ్ ఇండియన్ గ్యాస్ ఆఫీస్ వద్ద.13 వ వార్డ్ సెంటెన్స్ స్కూల్ అడ్డరోడ్డు లో. 24వ వార్డ్ పాత సమితి ఆఫీస్ వద్ద .పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా పూడిక తీయుట. చెత్త తొలగించుట. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎం ల్ ఏ చదలవాడ అరవింద బాబు అడుగుజాడల్లో నడుస్తున్నారు.స్వచ్ఛ - నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 11 వ వార్డ్ ఇండియన్ గ్యాస్ ఆఫీస్ వద్ద 13 వ



వార్డు సెంటెన్స్ స్కూల్ అడ్డ బజార్ లో. 24వ వార్డ్ పాత సమితి ఆఫీస్ వద్ద .ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు కాలువ లోని పూడిక తీసి మురుగు నీరు పారేలా చేశారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించారు. ఆ ప్రాంతంలోని రోడ్లను పరిశుభ్రం చేశారు. పట్టణంలో ఎవరి వీధి వారే కాలువల పూడిక తీసే లాగా ఎవరి విధి వారే శుభ్రం చేసుకునే లాగా అక్కడ ఉన్న అధికారులు, ప్రజలు. కలిసి శుభ్రం చేసుకోవాలని కోరుకుంటూ ఎమ్మెల్యే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

**పల్నాడు జిల్లా నరసరావుపేట లింగంగుంట్ల ఎన్ఎస్పి కాలనీలో ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబునాయుడు పేదలకు ఇస్తున్న పెన్షన్లు నరసరావుపేట శాసనసభ్యులు డా.శ్రీ.చదలవాడ అరవిందబాబు ఆదేశాలమేరకు ఒకటవ తారీఖు ఉదయం లింగంగుంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు గంగుల పెద్దిరెడ్డి మరియు సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్లు పంపిణీ చేస్తున్న.. బోరుగడ్డ అంబేద్కర్.**

- నరసరావుపేట మేజర్ న్యూస్



## ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా

నరసరావుపేట మేజర్ న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం ఉదయం పలనాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు దుర్గి మండలంలో పర్యటించి స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందించే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గబ్రు నాయక్, మండల రెవెన్యూ అధికారి ఫణి కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శిరిగిరిపాడు లో పశువుల నీటి తొట్టిల నిర్మాణం ప్రారంభం




**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పశువుల నీటి తొట్టిలు నిర్మాణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారం భించింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామం నందు టిడిపి నాయకులు కుర్రి శివారెడ్డి, కళ్ళం రామాంజి రెడ్డి ల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పశువులకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల సంరక్షణకూ, ఉపాధి కల్పనకూ ఇది సహాయపడనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి. ప్రసాదరావు, ఏపీఓ రేఖా జ్యోతి, టి.ఏ. నాగుల నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**రెంటచింతల మేజర్ న్యూస్:**

మాడుగుల నుండి మాచర్లకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కాశి బోయిన పున్నారావును గోలి వాగు సమీపంలో వెనకనుంచి కారు ఢీకొనడంతో పున్నారావుకు తీవ్ర గాయాలు అయ్యాయి ప్రాథమిక చికిత్స అనంతరం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నాగార్జున తెలిపారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు

## నకరికల్లు నందు 3న జరిగే ఋణమేళ కు ఏర్పాట్లు పూర్తి

**నకరికల్లు మేజర్ న్యూస్**

అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందించే నేపధ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు నకరికల్లు లో ఈ నెల 3వ తేదీన ఋణమేళ ను నిర్వహిస్తున్నట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. కాశయ్య తెలిపారు. బీసీ, కాపు, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, రెడ్డి, మేదర, శాలివాహన, కార్పొరేషన్ లకు సంబంధించి స్వయం ఉపాధి పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తారని పేర్కొన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న అందరూ వారి వారి ఆన్ లైన్ దరఖాస్తు తో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈ ఋణ మేళకు హాజరు కావలసిందిగా కోరడమైనది. వీరి యొక్క దరఖాస్తుల అభ్యర్థుల ఎంపిక నియామకం జరుగుతుందన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎప్రియల్ 3వ తేదీ ఉదయం 10-30 గంటల నుండి నిర్వహించు నియామకాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నకరికల్లు, జిడిసిసి బ్యాంక్ గుండ్లపల్లి, రుపెనగుంట్ల, కుంకలగుంట, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కండ్లకుంట బ్యాంక్ మేనేజర్లు అందరూ కూడా పాల్గొంటారని కాసయ్య తెలిపారు.

## వారం రోజుల్లోగా పైలట్ గ్రామాల్లో రీసర్వే పూర్తిచేయండి

**- జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే**

నరసరావుపేట మేజర్ న్యూస్: జిల్లాలో 25 పైలట్ ప్రాజెక్టు గ్రామాల్లో నిర్వహిస్తున్న భూముల రీసర్వే వారం రోజుల్లోగా అధికారులు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆదేశించారు. వాస్తవ భూ హక్కుదారుల సమాచారాన్ని సర్వేలో నమోదైన వివరాలను సరి చేసి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేయాలన్నారు.స్థానిక కలెక్టరేట్ లో రెవెన్యూ, సర్వే, పౌర సరఫరాల శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రెండవ దశ గ్రామాల ఎంపిక పూర్తి చేసి గ్రామ సరిహద్దులు నిర్ణయించే కార్యక్రమం ప్రారంభించాలన్నారు. నెలాఖరు నాటికి రేషన్ కార్డు దారుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. 1,64,000 వ్యక్తుల ఈ కేవైసీ పెండింగ్ లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నారదముని, ఆర్డీవో మధులత, సర్వే ఏడీ భానుకీర్తి, తహశీల్దార్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ వర్కర్ల ర్యాలీ




పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : మున్సిపల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పిడుగురాళ్ల పట్టణంలోని బంగ్లా సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చంద్రకళ మాట్లాడుతూ ఆప్కా సంస్థను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెవడాన్ని ఆమె ఖండించారు. ఏళ్ళ తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టర్ , ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని, సబ్బులు, చెప్పులు, యూనిఫామ్, వెంటనే ఇవ్వాలని , పండుగ సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలని, అకారణంగా తొలగించిన కాంద్రగుంట మేరమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తెలకపల్లి శ్రీనివాసరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిలక సునీత, భక్తుల రామారావు మొగిలి ప్రతాప్, కంప సాగర్ బాబు, జయమ్మ, అన్నపూర్ణ, మేరమ్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### కాసు వ్యాఖ్యలను ఖండించిన ఎన్డీఏ కూటమి నాయకులు



పిడుగురాళ్ల మేజర్ న్యూస్: పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన పట్టణ మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జులకల్లు గ్రామంలో నిన్న జరిగిన ఘటనపై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఈరోజు పిడుగురాళ్ల పట్టణం పల్నాడు హాస్పిటల్ విలేకరుల సమావేశం నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రశాంతంగా ఉన్న గురజాల నియోజకవర్గం పల్లెల్లో ఏదో జరిగిపోతోంది అంటూ మళ్లీ నేను వస్తాను ఇరగదీస్తాను అంటూ ఏప్రిల్ ఫూల్స్ డే నాడు మీడియా ముందుకు వచ్చి నోటికొచ్చినట్టు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు.కాసు మహేష్ రెడ్డి నీ హయాంలో జరిగిన 11 హత్యలు,అరాచకాలు,అక్రమ మైనింగ్ గుంతలలో పడి చనిపోయిన చిన్నారుల గురించి మర్చిపోయావా??వాటి గురించి మాట్లాడే దమ్ము ఉందా??కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హత్యలు అరాచకాలు లేకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించడం ఇష్టం లేక ఇప్పుడు కూడా గ్రామాల్లో గొడవలు సృష్టించడానికి ప్రయత్నిస్తుంది మీరు కాదా?? ఖబడ్దార్ అని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలకు కట్టుబడి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడాన్ని జీర్ణించుకోలేక ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు నీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తురక వీరస్వామి,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పణితి రవి,పిడుగురాళ్ల మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ,రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు నడికుడి వెంకటేశ్వరావు,గురజాల నియోజకవర్గం కుమ్మర శాలివాహన సాధికార సమితి కన్వీనర్ జమ్మిశెట్టి రామకృష్ణ,పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మంద డేవిడ్,క్లస్టర్ ఇంచార్జి లు కురముట్ల ఆంజనేయులు, యడ్లపల్లి శివన్నారాయణ,పిడుగురాళ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లంజపల్లి కొండలు,నందిపాటి శ్రీనివాస్ రెడ్డి,యూనిట్ దగ్గుల వెంకటేశ్వరరెడ్డి,పిడుగురాళ్ల పట్టణ వడ్డెర సాధికార సమితి కన్వీనర్ కుంచెపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు చేయూత అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం - తోట వీరాంజనేయులు.



వెల్దుర్తి, మేజర్ న్యూస్ : వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామం నందు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మంగళవారం స్థానిక టిడిపి నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులకు పెన్షన్లను అందజేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని, వారి అభివృద్ధి కొరకై పాటుపడుతుందని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన విజన్‌ను పేద ప్రజలకు చేయూత నందించేందుకు, అదేవిధంగా భవిష్యత్ తరాలకు భరోసా కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు తోట వీరాంజనేయులు, సీనియర్ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను ఐదు కోట్లు వసూలు : పి శ్రీధర్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల పట్టణ పరిధిలో2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.05 కోట్లు ఆస్తి పన్ను వసూళ్లు జరిగిందన్నారు.గత ఏడాది కంటే రూ.01 కోట్లు అధికంగా పన్ను వసూళ్లు ఆయన తెలిపారు.గత ఏడాది రూ.04కోట్లు పన్ను వసూలు కాగా, ఇప్పుడు రూ.05 కోట్లు పన్నులు వసూలు చేశారు.వడ్డీపై 50 శాతం రాయితీ ప్రకటించిన నాటి నుండి రూ 17 లక్షలు,చివరి రోజైన సోమవారం ఒక్కరోజే రూ.21 లక్షలు పన్ను చెల్లించిన ట్లు తెలిపారు. పన్నుచెల్లింపుదారులు సకాలంలో ఆస్తి పన్ను చెల్లించడంద్వారా పట్టణాభివృద్ధిభాగస్వాములుఅయ్యారన్నారు.పన్ను వసూళ్లకుకు కృషి చేసిన అడ్మిన్ కార్యదర్శులు,ఇతర కార్యదర్శులు, బిల్ కలెక్టర్, రెవెన్యూ ఆఫీసర్ లు కలసి ప్రణాళికాబద్ధంగా జరిగేలా పర్యవేక్షణ చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం

**నకరికల్లు మేజర్ న్యూస్**

నకరికల్లు మండలం రూపెనగుంట్ల ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రైతు సేవ కేంద్రం, రూపేనగుంట్ల ఆవరణంలో ,బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు,సురేఖ స్ఫూర్తి,విమ్రత,కావ్య, సీతా మహాలక్ష్మి, వైష్ణవి, తమ గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా స్థానిక నకరికల్లు మండలం, రూపెనగుంట్ల గ్రామం నందు ఎలుకల యాజమాన్యం గురించి రైతు సేవ కేంద్రం వి ఏ ఏ హనుమంతు రావు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బ్రోమోడియోలిన్ విషపు ఎర తయారి విధానాన్ని ,పాటించవలసిన మెళు కువలను నైపుణ్య ప్రదర్శన ద్వారా రైతులకు తెలియజేశారు. మందు తయారు చేసే సమయంలో గ్లౌజులు, మాస్కు ధరించాలని రైతులకు సూచించారు. విద్యార్థినీలు రైతులకు వరిలో, మినుములో ఎలుకలు కలుగజేసే నష్టం గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గురవయ్య కోటి రెడ్డి , వెంకట్రావు , కొల్లారావు , బుచ్చయ్య మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## నిత్యం వ్యాయామం చేసి మానసిక, శారీరక ఆరోగ్యాలు పెంపొందించుకోవాలి

- జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్
- వ్యాయామశాలను ప్రారంభించిన ఎస్పీ సతీమణి శ్ధరణ్య సతీష్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నిత్యం ఎన్నో వత్తుళ్ళు, ఉరుకులు, పరుగులతో కూడిన మానవుని దైనందిన జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమని, వ్యాయామం చేయటం వలన శారీరక, మానసిక ఆరోగ్యాలు పెంపొందితాయని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యాయామశాలను, చిన్న పిల్లల క్రీడా పరికరాలను ఎస్పీ సతీమణి ధరణ్య సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వారితో పాటు ప్రజలు కూడా నిత్యం నడక, పరుగు, ఇతర వ్యాయామాలు చేస్తూ ఉంటారని, పోలీస్ వారికి ఇదివరకే వ్యాయామశాల ఉన్నది కావున ప్రజలకు కూడా ఒక వ్యాయామశాల ఉంటే బాగుంటుందనీ ఉద్దేశంతో ఈ ప్రకృతి వ్యాయామశాల ఆలోచనతో ఈ ప్రకృతి వ్యాయామశాలను ఏర్పాటు చేయడం జరిగినద నారు. దీనితో పాటు చిన్న పిల్లలు ఆడుకోవటానికి ఒక ఆట స్థలాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని,కావున ప్రజలందరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నాం.ఈ ప్రకృతి వ్యాయామశాలను ఏర్పాటు చేయడంలో కృషి చేసిన సీసీ ఉప్పాల ఆదిశేషుని, పోలీస్ జిమ్ ట్రైనర్ కానిస్టేబుల్ శ్రీనివాసరావులను అభినందించారు. కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్పీతల్లిదండ్రులు, ట్రైనీ ఐపిఎస్ దీక్ష, ఏఆర్ డీఎస్పీ ఏడుకొండలు రెడ్డి, సీసీ ఉప్పాల.ఆది శేషు, ఆర్ఐలు శ్రీహరి రెడ్డి, శివరామకృష్ణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూగజీవాల దాహం తీర్చేందుకు పెద్దఎత్తున నీటితొట్టెలు: చీఫ్ విప్ జీవీ





### నీటితొట్టెల పనులు ప్రారంభించిన జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** మండువేసవికాలం దృష్ట్యా ఎక్కడా కూడా మూగజీవాలు ఇబ్బంది పడకూడదని పెద్దఎత్తున నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వచీఫ్విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు . గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెల సంపదల పరిరక్షణ కోసం ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. మండలంలోని నాగులవరం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మూగజీవాల కోసం నీటితొట్టెల నిర్మాణ పనుల్ని మంగళవారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవిలో పశువులకు తాగునీరు, గడ్డి కొరత లేకుండా చూసేందుకు ఎన్డీయే ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అవసరమైన చోట్ల ఈ తొట్టెలను నిర్మిస్తున్నామని, ఒక్కో తొట్టిని రూ.33,200తో సిమెంట్తో పక్కాగా నిర్మిస్తున్నామని తెలిపారు. బోరు మోటర్ ద్వారా తొట్టెలు ఎప్పటికప్పుడు నీటితో నింపుతామ మన్నారు. ఒక్కో తొట్టికి 5,200 లీటర్ల నీరు అవసరమని, రక్షిత నీటి సరఫరా కోసం చర్యలు చేపడుతున్నామన్నా రు. వీటిద్వారా అడవులు, పొలాల నుంచి తిరిగి వచ్చే పశువులకు ఇబ్బందులు తప్పుతాయన్నా రు. పల్నాడు జిల్లాలో 317 నీటి తొట్టెలు రూ.1.05 కోట్లతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేశామని, నియోజకవర్గంలో 55 తొట్టెలకు రూ.18.26 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఇటీవలే 12,138 నీటి తొట్టెలు మంజూరు చేసిందని, 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఇప్పటికే ఉన్న 9,044 తొట్టెలకు ఇవి అదనంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జున రావు, మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, చిరంజీవి, బ్రహ్మం, వీరగంధం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని 28వ వార్డు ఓబయ్య కాలనీ లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు,వికలాంగులు మరియు ఇతర నిరుపేద వర్గాల వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఆసరాగా నిలుస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని క్రమం తప్పకుండా లబ్ధిదారులకు అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు జనసేన నాయకులు నాగశ్రీను రాయల్ మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.


# విలేకరులు కావలెను

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్పేట, గుంటూరు.



# నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

- పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
- జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్చార్జి – సెల్ : 9959426987
- ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
- ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్చార్జి – సెల్ : 9030880455
- జి.హిరన్మాయి (కన్నల్) – నరసరావుపేట ఆర్సి ఇన్చార్జి, జిల్లా క్రైమ్ రిపోర్టర్
- చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ – సెల్ : 9963343327
- శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్చార్జి – సెల్ : 8341408201
- వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్చార్జి – సెల్ : 9701250872
- బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ – సెల్ : 9866246951
- చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు – సెల్ : 9490544635
- యం.కృష్ణ – మంగళగిరి ఆర్సి ఇన్చార్జి – సెల్ : 9393309149
- వి.రవికుమార్ – తెనాలి ఆర్సి ఇన్చార్జి – సెల్ : 99083 38200
- డి. చైతన్య – వినుకొండ ఆర్సి ఇన్చార్జి – సెల్ : 9381968453
- జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ – సెల్ : 9392231959
- వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ – సెల్ : 80191 99991
- బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ – సెల్ : 9949382676
- రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ – సెల్ : 9866782780
- ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ – సెల్ : 9948175840
- కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు – సెల్ : 7799881000
- డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ – సెల్ : 9110734898
- పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ – సెల్ : 9666474953
- ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ – సెల్ : 7989434737
- అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ – సెల్ : 9849134987
- పి.మణికంఠ – మాచర్లటౌన్ రిపోర్టర్ – సెల్ : 7013169885
- ఎస్.డి.మహబూబ్ – మాచర్ల క్రైం రిపోర్టర్ – సెల్ : 9989124898
- పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ – సెల్ : 8185815858
- టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ – సెల్ : 9912818723
- ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 9440822538
- షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ – సెల్ : 98489 26300
- ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ – సెల్ : 6303775169
- డి.మల్లికార్జునరావు – యడ్లపాడు రిపోర్టర్ – సెల్ : 8309237441
- పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ – సెల్ : 8125125239
- నాగరాజు – మంగళగిరి టౌన్ రిపోర్టర్ – సెల్ : 9032258913
- రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ – సెల్ : 7075942600
- తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ – సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్పేట, గుంటూరు.